క్లుప్తంగా

ముమ్మరంగా తనిఖీ



రుద్రూర్: ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో అధికారులు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. కోటగిరి, పోతంగల్, రుద్రూర్ మండలాల్లో రుద్రూర్, కోటగిరి ఎంపీడీవోలు బాలగంగాధర్, మనోహర్‌రెడ్డి, కోటగిరి ఎంపీవో మారుతి ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పాటై 24 గంటలపాటు తనిఖీలు చేస్తున్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

భారత జాగృతి కన్వీనర్ల నియామకం



ఆర్మూర్‌టౌన్: భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతికుమార్, నియోజకవర్గ కన్వీనర్ మక్కల సాయినాథ్ ఆయా మండలాలకు కన్వీనర్లను నియమించారు. ఆర్మూర్‌టౌన్ కన్వీనర్‌గా దండుగల నాయుడు, ఆర్మూర్, మాక్లూర్, నందిపేట్, డొంకేశ్వర్ మండలాల కన్వీనర్లుగా ముదెల్ల నవీన్, మలావత్ రమేశ్‌నాయక్, సోఫియన్ ఖాన్, పాగరి సంజీవ్, ఆర్మూర్ టౌన్ యూత్ కన్వీనర్‌గా అల్లెపు రాకేశ్‌కు జిల్లా అధ్యక్షుడు అవంతికుమార్ నియామకపత్రాలు అందజేశారు.

వివాహ పరిచయవేదిక విజయవంతం



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో జిల్లా యాదవ వధూవరుల పరిచయ వేదికను ఆదివారం నిర్వహించారు. మొత్తం 80మంది యువతీయువకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, మహేశ్, గంగాధర్, రాజమల్లు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసరప్రాంతాల్లో ఊరేగిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు సర్వ సభ్య సమావేశం

బాల్కొండ: ముప్కాల్ మండల పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని ఎంపీపీ సామ పద్మ అధ్యక్షతన సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో దామోదర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

హైదరాబాద్‌కు తరలిన బీసీ నాయకులు



సుభాష్‌నగర్: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘాల రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశానికి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, విద్యార్థులు, అనుబంధ సంస్థల నాయకులు తరలివెళ్లారు. అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో మున్నూరుకాపు సంఘంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి రేవంత్, జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు, అరిగెల యోగేశ్వర్, సాయాగౌడ్, డి భాస్కర్, స్వప్న, లక్ష్మీనారాయణ, నవాతే ప్రతాప్, వీర్‌కుమార్, సుజిత్ సింగ్ ఠాకూర్, బాలకృష్ణ, పుప్పాల రవి తదితరులు హైదరాబాద్‌వెళ్లినవారిలో ఉన్నారు.

కొలువుదీరిన అమ్మవారు

- భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రులు ప్రారంభం
- భక్తుల ప్రత్యేక పూజలు



పోచంపాడ్‌లో ప్రతిష్ఠించిన మాత



డొంకేశ్వర్‌లో కొలువుదీరిన దుర్గాదేవి



బోధన్‌లోని చక్రేశ్వరాలయంలో..



బోధన్ మండలంలోని ఏరాజ్‌పల్లిలో..



డొంకేశ్వర్ మండల కేంద్రంలో



సాలూరాలో కొలువు దీరిన దుర్గామాత



రెంజల్‌లో..



రుద్రూర్‌లో కొలువుదీరిన దుర్గామాత



ముప్కాల్ మండలం కొత్తపల్లిలో పూజల్లో పాల్గొన్న మహిళలు



ఆర్మూర్‌లో అమ్మవారి ప్రతిమను తరలిస్తున్న భక్తులు

సాక్షి నెట్‌వర్క్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అమ్మవారు ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో కొలువుదీరారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలోని సత్య గంగవ్వ కళ్యాణ మండపంతోపాటు తొండాకూర్, గాదేపల్లి, నడ్కుడ, అన్నారం, నూత్‌పల్లి, మారంపల్లి గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. తొలిరోజు అమ్మవారు బాలత్రిపుర సుందరీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఆర్మూర్ పట్టణంతోపాటు గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. మండపాలను విద్యుత్‌దీపాలతో అలంకరించారు. రెంజల్‌లో గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని గ్రామాల్లో దుర్గమాతను మండపాల్లో ప్రతిష్ఠించారు. బాల్కొండ మండల కేంద్రంలోని నిమిషాంబదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు. కోటగిరి, రుద్రూర్, పోతంగల్ మండలాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. బోధన్, సాలూరా మండలాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. సాలూరాలో నవదుర్గా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

బోధన్ పట్టణంలోని చక్రేశ్వరాలయంలో సార్వజనిక్ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆలయ పూజారులు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పూజారి లింగం దంపతులు పూజలు నిర్వహించారు. ఏసీపీ కిరణ్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ బీర్కూర్ బుజ్జి, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, ఉత్సవ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

మంత్రికి బిల్డర్ల పరామర్శ



మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

వేల్పూర్: రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తల్లి మంజులమ్మ ఇటీవల మృతి చెందగా, మంత్రిని బిల్డర్స్ అసోసియేషన్ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. మంజులమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రశాంత్‌రెడ్డితోపాటు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రిని పరామర్శించిన వారిలో డీసీసీబీ వైస్‌చైర్మన్ రమేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మార గంగారెడ్డి, ఆనంద్ రెడ్డి, కోటపాటి నర్సింహనాయుడు తదితరులున్నారు.

బాజిరెడ్డికి నుడా చైర్మన్ శుభాకాంక్షలు

డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ అభ్యర్థిగా బీఆర్ఎస్ బీ ఫామ్ అందుకున్న బాజిరెడ్డి గోవర్ధన్‌కు నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



ఆలయ పరిసరాల్లో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న రోటరీ సభ్యులు

ఆర్మూర్‌టౌన్: పరిసరాల పరిశుభ్రతపాటిస్తేనే రోగాలు దరిచేరవని ప్రవాస భారతీయుల సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని మహాలక్ష్మి కాలనీలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో 'ఆదివారం – అరగంట శుచీశుభ్రత' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోటపాటి మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కార్యాక్రమాన్ని నిర్వహిస్తున్న రోటరీ సభ్యులను అభినందించారు. రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు పట్వారి గోపీకృష్ణ, తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ, ప్రాజెక్ట్ చైర్మన్ చొక్కల రాజారాం, చరణ్ రెడ్డి, సురేశ్, గోనె శ్రీధర్, వినాయక్, రాస ఆనంద్, రాస శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షుడు తమ్మీ శ్రీనివాస్, పాల సుధాకర్, అంబరీష్ పాల్గొన్నారు.

శ్వాసమీద ధ్యాసనే ధ్యానం



మాట్లాడుతున్న శ్రీధరానందస్వామి

బాల్కొండ: శ్వాసమీద ధ్యాసనే ధ్యానమని అంకాపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీధరానంద స్వామి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ధ్యాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీధరానందస్వామి మాట్లాడుతూ.. ధ్యానమనేది ఇప్పటిది కాదని, పూర్వం నుంచే ఉందన్నారు. శాఖాహారం తింటూ ధ్యానం చేస్తేనే ప్రయోజనమన్నారు. ధ్యానం సర్వరోగా నివారిణి అని అన్నారు. సాధన చేస్తే సాధ్యం కానిది ఏదీ లేదన్నారు. ఈ సందర్భంగా శ్రీధరానందతోపాటు స్థానిక పండితుడు హరాచారి నారాయణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు భూపతిరాజు, రాజేందర్, పెంటు రాజేశ్వర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం



ముప్కాల్ మండలం కొత్తపల్లిలో పటాకులు కాలుస్తున్న కాంగ్రెస్ నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : బోధన్, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. సుదర్శన్ రెడ్డి, ముత్యాల సునీల్‌రెడ్డి, వినయ్‌రెడ్డి అభ్యర్థిత్వాలు ఖరారుకావడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయా నియోజకవర్గాల్లో పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. రెంజల్‌మండలం సాటాపూర్ చౌరస్తాలో నిర్వహించిన సంబురాల్లో మాజీ ఎంపీపీ మోబీన్‌ఖాన్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సాయారెడ్డి, రాములు, సీనియర్ నాయకులు శంకర్‌గౌడ్, ధనుంజయ్, నాయకులు జావీద్, నితిన్, గయాసొద్దీన్, సద్దాం, వినోద్, కిరణ్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో డీసీసీ డెలిగేట్ జైడి రవి, కమ్మర్‌పల్లిలో పార్టీ మండలాధ్యక్షుడు రవి, బుచ్చిమల్లయ్య, సింగిరెడ్డి శేఖర్, నిమ్మ రాజేంద్రప్రసాద్, గణేశ్‌గుప్తా, ఆర్మూర్‌లో పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, కొల వెంకటేశ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, మాక్లూర్‌లో మోతే రాజేశ్వర్, దేవన్న, భోజన్న, రాజునాయక్, జైల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



సాటాపూర్ చౌరస్తాలో..



ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో..



కమ్మర్‌పల్లిలో..

బీఆర్ఎస్ సంబురాలు



బాల్కొండలో పటాకులు కాల్చుతున్న నాయకులు



అంక్సాపూర్‌లో..



కమ్మర్‌పల్లిలో..

బాల్కొండ/వేల్పూర్/కమ్మర్‌పల్లి/బోధన్‌టౌన్/నవీపేట: బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల, బీ ఫామ్‌ల అందజేయడాన్ని హర్షిస్తూ ఆ పార్టీ నాయకులు ఆదివారం సంబురాలు చేసుకున్నారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి బీ ఫామ్ జారీ చేయగా, ఆయన తరఫున ఎమ్మెల్సీ కవిత తీసుకున్నారు. బాల్కొండ, వేల్పూర్, అంక్సాపూర్, కమ్మర్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చారు. ప్రశాంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. బాల్కొండలో పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, కమ్మర్‌పల్లిలో రఘు, అహ్మద్, శ్రీను, పాషా, గణేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోధన్ నియోజకవర్గంలో..

సీఎం కేసీఆర్ చేతుల మీదుగా షకీల్ అహ్మద్ బీ ఫామ్ అందుకోవడంతో ఆ పార్టీల నాయకులు సంబురాలు చేసుకున్నారు. బోధన్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో పటాకులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు రవీందర్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ సోహేల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగారాం, కౌన్సిలర్ అశ్వక్, నాయకులు గంగాధర్‌గౌడ్, ఎన్ఆర్ఐ బాబా, గుమ్ముల అశోక్‌రెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు. నవీపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి పటాకులు కాల్చారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే షకీల్‌లకు మద్దతుగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ మండల నాయకులు నర్సింగ్‌రావు, తెడ్డు పోశెట్టి, అబ్బన్న, దొంత ప్రవీణ్, అల్లం రమేశ్, దాస్ సాయి, పోతన్న తదితరులు పాల్గొన్నారు.



నవీపేటలో..



బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో..

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

బోధన్‌రూరల్(బోధన్) : బోధన్, సాలూరా మండలాల్లోని గ్రామాలు, మంజీరాతీరం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని బోధన్ రూరల్ ఎస్సై నాగనాథ్ అన్నారు. ఆదివారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బోధన్ మండలంలోని కల్దుర్కి బండార్‌పల్లి శివారులోని రాజన్న చౌరస్తా వద్ద రెండు ట్రాక్టర్లు, సాలూరా శివారులో ఒక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

అబ్దుల్‌కలాంకు ఘననివాళి



ఖలీల్‌వాడి: తెలంగాణ ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్స్ పిలుపు మేరకు నిజామాబాద్ అర్బన్ ఏజెంట్స్ అండ్ బాయ్స్ ఆధర్వంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జయంతిని నిజామాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఘనంగా నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ అధ్యక్షుడు వనమాల సత్యం, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ, నిజామాబాద్ అర్బన్ అధ్యక్షుడు రణం రవీందర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, నిజామాబాద్ అర్బన్ ప్రోగ్రాం ఆర్గనైజేషన్ సెక్రటరీ దూస రవికుమార్, సీనియర్ ఏజెంట్ తుకారాం తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో ఉత్సాహంగా బతుకమ్మ



ఎంపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..



బతుకమ్మ సంబురాల్లో మహిళలతో అయేషా

బోధన్: పట్టణంలో ఆదివారం బతుకమ్మ సంబురాలను మహిళలు ఘనంగా నిర్వహించారు. రాకాసీపేట్ ప్రాంతంలోని పదో వార్డులో ఉన్న కర్ణంకుంట ఏరియాలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా పాల్గొన్నారు. ఎంపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకను వైభవంగా నిర్వహించారు. ఫౌండేషన్ సభ్యురాలు శ్రీదేవి స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మను పేర్చి పూజలు చేశారు. బతుకమ్మ పండుగ విశిష్టతను భావితరానికి అందించాలని ఆమె అన్నారు.

మేనిఫెస్టోల్లో రైతుల సమస్యలు చేర్చాలి

ఖలీల్‌వాడి: రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోల్లో రైతాంగ సమస్యలను చేర్చాలని ఏఐకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడలో ఆదివారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేశ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శోభన్ మాట్లాడుతూ.. పసుపు, ఎర్రజొన్న రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు. బోధన్, సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు ఎస్ఎస్ఎఫ్ ఇచ్చిన భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. సమగ్ర భూ సర్వే నిర్వహించి, ధరణి లోపాలన్నింటిని సవరించాలన్నారు. సన్న, చిన్నకారు రైతుల రుణాలను మొత్తం మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలని, పోడు భూములు సాగు చేస్తున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంగాధరప్ప, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి సిర్ప లింగం, రైతు సంఘం జిల్లా నాయకులు భీమన్న, లక్ష్మణ్, కేసరి పద్మ, సుశీల, ఆరిఫ్, ఉస్మాన్‌ఖాన్, లక్ష్మి పాల్గొన్నారు.

బాధ్యతగా బీజేపీకి ఓటెయ్యండి



పార్టీలో చేరిన యువకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎంపీ



మాట్లాడుతున్న ఎంపీ ధర్మపురి అర్వింద్

బోధన్‌టౌన్(బోధన్) : రైతులు, ప్రజలు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ఎంపీ అర్వింద్ కోరారు. ఆదివారం పట్టణంలోని రవి గార్డెన్‌లో బీజేపీ విస్తృతస్థాయి సమావేశం జరగగా ఈ సమావేశానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బోధన్‌లోని చక్కెర కార్మగారాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మూసేశాయన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే చక్కర కార్మగారాన్ని స్వాధీనం చేసుకొని పూర్వవైభవం తీసుకొస్తానని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత చేసింది ఏమీ లేదన్నారు. అధికారంలోకి రాగానే చక్కర ఫ్యాక్టరీని మూసివేసి అథ:పాతాళానికి తొక్కేశారన్నారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న చక్కర ఫ్యాక్టరీలను తెరిపించిన ఘనత బీజేపీకి దక్కిందన్నారు. ఫ్యాక్టరీలకు కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల నిధులు కేటాయిస్తుందన్నారు. 2006లో చక్కెర కార్మగారంపై హౌస్ కమిటీ వేశారని ఆ కమిటీని దివంగత సీఎం వైఎస్సార్ వేశారని, ఆ కమిటీ సిఫార్సులు అమలు కాలేదని గుర్తు చేశారు. పసుపు బోర్డు తెచ్చిన ఘనత బీజేపీదే అని, త్వరలో పసుపు రేటు రూ. 20 వేల నుండి రూ. 25 వేలుకు పెరుగుతుందన్నారు. బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఎన్నికల్లో నా ముఖం కాదు కేసీఆర్ మొఖం చూసి వేయాలంటున్నాడని, దొంగ పాస్‌పోర్ట్ల కేసీఆర్ మొఖం చూసి ఓటు ఎలా వేస్తారన్నారు. బోధన్ నిజామాబాద్ పీఎఫ్ఐ, ఐఎస్ఐ, దొంగ పాస్ పోర్టులకు, దొంగ ఓట్లకు అడ్డగా మారిందని ఎమ్మెల్యేను, ఎమ్మెల్సీని ఈ విషయమై ప్రశ్నించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రేవంత్ రెడ్డి చక్కెర కారాగారాన్ని, రాష్ట్రాన్ని అమ్మేస్తాడన్నారు.

పార్టీలో చేరిన యువకులు

బోధన్ నియోజకవర్గంలోని నవీపేట్ మండలంలోని యువకులు, బోధన్ మండలంలోని యువకులు ఎంపీ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఎంపీ ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బస్వా లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, వడ్డి మోహన్ రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్ రెడ్డి, ప్రభారీలు రాంచరన్ యాదవ్, నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి సుధాకర్‌చారి, నియోజక వర్గ కన్వీనర్ శ్రీధర్, జెడ్పీటీసీ మేక విజయ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైశ్య వ్యాపారులకు చేయూతే లక్ష్యం

- వీబీఎన్ ఫౌండర్ ఇమ్మడి శివకుమార్

నిజామాబాద్ సిటీ : వైశ్యుల వ్యాపార వృద్ధి కోసం ఏర్పాటు చేసిన వీబీఎన్(వైశ్య బిజినెస్ నెట్‌వర్క్) ను వైశ్య వ్యాపారులు వినియోగించుకుని స్థిరపడాలని వీబీఎన్ ఫౌండర్ ఇమ్మడి శివకుమార్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో వీబీఎన్ నిజామాబాద్ చాప్టర్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఏదైన ఒక బిజినెస్ ఏర్పాటు చేసుకుని దానిని మార్కెటింగ్ చేసుకునే అవకాశం లేని వారికి వీబీఎన్ చక్కని వేదికగా ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటివరకు హైదరాబాద్‌కు పరిమితమైన వీబీఎన్‌ను జిల్లాల వారీగా విస్తరించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం నాలుగు జిల్లాలో వీబీఎన్ చాపర్లు ఏర్పాటు చేస్తున్నామని ఇందులో భాగంగా మొదటిది నిజామాబాద్‌లో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిజామాబాద్ వీబీఎన్ అధ్యక్షుడిగా రాఘవేంద్ర పెద్ది, కార్యదర్శిగా సాయిరోహిత్ మూడా, కోశాధికారిగా యశ్వంత్ దీకొండను నియమించినట్లు శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్త సభ్యులతో ప్రమాణా స్వీకారం చేయించారు. కార్యక్రమంలో వీబీఎన్ చైర్మన్ రాజేశ్ డొంకేశ్వర్, కార్యదర్శి సీఏ చంద్రశేఖర్‌వేముల, కోశాధికారి శ్రీనివాస్ కల్లూరి, సభ్యులు ప్రవీణ్, ఫణిభూషణ్, వికాస్ కైలాస్, కొండా శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.